# పార్క్ హోటల్స్, మెడి అసిస్ట్ ఐపీఓలకు సెబీ అనుమతి

దిల్లీ: 'ది పార్క్' బ్రాండ్‌పై హోటళ్లు నిర్వహిస్తున్న ఏపీజే సురేంద్ర పార్క్ హోటల్స్ లిమిటెడ్, ఆరోగ్య సాంకేతిక సంస్థ మెడి అసిస్ట్ హెల్త్‌కేర్ సర్వీసెస్ ఐపీఓ ప్రతిపాదనలకు సెబీ ఆమోదం తెలిపింది. ఆగస్టులో ఈ 2 సంస్థలు ముసాయిదా పత్రాలు దాఖలు చేయగా, తాజాగా అనుమతులు దక్కాయి. ముసాయిదా పత్రాల ప్రకారం, ఏపీజే సురేంద్ర పార్క్ హోటల్స్ తాజా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా రూ.650 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) పద్ధతిలో షేర్లను విక్రయించడం ద్వారా మరో రూ.400 కోట్లు సమీకరించనుంది. ఓఎఫ్ఎస్‌లో ఏపీజే సురేంద్ర ట్రస్ట్, ఏపీజే ప్రై.లి., ఆర్ఈసీపీ ఐవీ పార్క్ హోటల్ ఇన్వెస్టర్స్ లిమిటెడ్, ఆర్ఈసీపీ ఐవీ పార్క్ కో-ఇన్వెస్టర్స్ లిమిటెడ్ తమ షేర్లను విక్రయించనున్నాయి.




✦ మెడి అసిస్ట్ ప్రతిపాదిత ఐపీఓ పూర్తిగా ఓఎఫ్ఎస్ పద్ధతిలోనే ఉండనుంది. 2.8 కోట్ల షేర్లను ప్రమోటర్లు, ప్రస్తుత వాటాదార్లు విక్రయించనున్నట్లు ముసాయిదా పత్రాల్లో తెలిపింది. విక్రమ్ జిత్ సింగ్ ఛత్వాల్‌తో పాటు మెడిమ్యాటర్ హెల్త్ మేనేజ్‌మెంట్, బెస్సెమెర్ ఇండియా క్యాపిటల్ హోల్డింగ్స్, బెస్సెమెర్ హెల్త్ క్యాపిటల్ ఎల్ఎల్‌సీ, ఇన్వెస్ట్‌కార్ప్ ప్రైవేట్ ఈక్విటీ ఫండ్‌లు ఈ ఓఎఫ్ఎస్‌లో షేర్లను విక్రయించనున్నాయి.

✦ సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్ ఐపీఓ ధరల శ్రేణిని రూ.340-360గా నిర్ణయించారు. ఈ నెల 18-20 తేదీల్లో ఈ ఇష్యూ ఉండనుంది. రూ.400 కోట్ల నిధుల సమీకరణ కోసం కంపెనీ తాజాగా ఈక్విటీ షేర్లను జారీ చేస్తోంది.